teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 54 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 29 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తుది అంకానికి చేరిన కాళేశ్వరం కమిషన్ విచారణ

తుది నివేదిక సమర్పణకు సిద్ధమవుతున్న కమిషన్

ఈ నెల 31న ముగియనున్న జస్టిస్ పీసీ ఘోష్ పదవీ కాలం





## దివ్య దేశ్‌ముఖ్ కు చెస్ గ్రాండ్ మాస్టర్ టైటిల్

టైటిల్ గెలుచుకున్న 4వ భారతీయ మహిళ

.. వివరాలు 7లో



## హైదరాబాద్ సిటీలో వర్షాలకు బ్రేక్

ఎండ రావటంతో జనం రిలాక్స్

ఆగస్ట్ 3వ తేదీ వరకు వర్షాలు లేవని వాతావరణ శాఖ వెల్లడి

.. వివరాలు 2లో



## రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర ఖరారు

పాదయాత్రకు సంబంధించిన వివరాలను ప్రకటించిన టీపీసీసీ

.. వివరాలు 2లో



# రోగాల కాలం.. జర పైలం

## పారిశుధ్య పనులకు పెద్దపీట

## సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం



తెలంగాణ బ్యూరో, జూలై 28. (తీన్మార్ న్యూస్): ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్

మిగతా 2 లో

## తెలంగాణలో సర్కారు బడులకు మహర్దశ

సాంకేతిక టెక్నాలజీతో విద్యాబోధన

డిజిటల్ తరగతులు, ఏఐ క్లాసులు

స్కూళ్లకు ఉచిత ఇంటర్నెట్ అందించుటకు నిర్ణయం




తెలంగాణ బ్యూరో, జులై 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని సర్కారు బడులకు మహర్దశ పట్టబోతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై సాంకేతిక టెక్నాలజీతో విద్యాబోధన

మిగతా 2 లో

## మద్యం అమ్మకాలపై నమ్మకం పెట్టుకంతో..

తెలంగాణ ప్రగతిని దెబ్బతీసింది కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన ట్వీట్



07



07

## ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు

శాశ్వత నివాసంతో స్థానికత మంజూరు చేయాలి

కౌన్సిలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలి

తుది తీర్పు వరకు రిజిస్ట్రేషన్లో చేర్చాలని ఉత్తర్వులు

## కలెక్టరేట్ ఎదుట టెంటేసి ఆందోళనకు దిగుతాం

సిగాచి బాధితులకు కోటి రూ. పరిహారం అందించాలి

ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎమ్మెల్యే హరీశ్ రావు



సంగారెడ్డి, జులై 28 (తీన్మార్ న్యూస్): తీవ్ర విషాదం నింపిన సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కోటి పరిహారం ఇవ్వకుంటే కలెక్టరేట్ కార్యాలయం ఎదుటే టెంట్ వేసి ఆందోళనకు దిగుతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేవరకు టెంట్ తీయమని బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. సిగాచీ బాధితులకు న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబాలతో సోమవారం హరీశ్ రావు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ ను కలిశారు. ఘటనలో మృతి చెందిన వారి డెడ్ బాడీలు అప్పగించడంలో, పరిహారం అందించడంలో వైఫల్యంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నదని సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించినా ఒక్కరికి అందలేదన్నారు. అంతిమ కార్యక్రమాలు

మిగతా 2 లో




02

## బస్సు ప్రయాణికులకు భారీ బంపర్ ఆఫర్

ప్రకటించింది తెలంగాణ ఆర్టీసీ సంస్థ

హైదరాబాద్ రూట్‌లో బస్సు టికెట్లపై భారీ తగ్గింపు

టికెట్ ధరలపై 16 నుంచి 30 శాతం వరకు భారీ రాయితీ

## హైడ్రాకు భారీగా నిధుల కేటాయింపు

రూ. 25 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ




.. వివరాలు 2లో

## 45 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తాం



స్థానిక ఎన్నికలు సమీపిస్తోన్న వేళ బీజేపీ అధ్యక్షుడు కీలక హామీ

.. వివరాలు 2లో

## ఎన్నికల తరువాత ఓటర్ల జాబితాలపై కుట్ర

స్పెషల్ ఐడెంటిఫికేషన్ రివిజన్ తీసుకువచ్చారని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన

02



# రోగాల కాలం.. జర పైలం

మొదటి పేజీ తరువాయి

జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్యాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య



నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని

తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

## హైదరాబాద్ సిటీలో వర్షాలకు బ్రేక్

హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సిటీలో వర్షాలకు బ్రేక్ పడింది. వారం రోజులుగా ముసురుతో ఇబ్బంది పడిన జనం ఎండ రావటంతో రిలాక్స్ అయ్యారు. ఇదే విధమైన వాతావరణం మరో వారం రోజులు ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. 2025, ఆగస్ట్ 3వ తేదీ వరకు వర్షాలు లేవని పడినా చెదురు మదురు, జల్లుల వర్షమే ఉంటుందని ఆగస్ట్ 3వ తేదీ వరకు భారీ వర్షాలు ఉండవని వెల్లడించింది. దీంతో వారం రోజులుగా ముసురు వానలతో ఇబ్బంది పడిన జనం రిలాక్స్ అయ్యారు. రాష్ట్రంలో దాదాపు వారం రోజులుగా కురిసిన వర్షాలు రానున్న వారం పాటు బ్రేక్ ఇస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే వారం రోజుల పాటు అంటే 2025, ఆగస్ట్ 3వ తేదీ వరకుతెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని ఐఎండీ అంచనా వేసింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ భారీ వర్షాలు మాత్రం పడవని చెప్పింది. ఐఎండీతో పాటు ఇతర వాతావరణ నిపుణులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే వారం రోజుల పాటు తెలంగాణలో వర్షాలు పడవని హైదరాబాద్‌తో సహా మొత్తం తెలంగాణలో పొడి వాతావరణం కొనసాగుతుందని అంచనా వేశారు. ఐఎండీ అంచనాతో హైదరాబాద్ వాసులకు కాస్తా ఊపిరి పీల్చుకుంటున్నారు. గత వారం రోజులుగా కురుస్తోన్న ఎడతెరిపి లేని వర్షాల వల్ల పనులు, ఉద్యోగాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట టెంటేసి ఆందోళనకు దిగుతాం

మొదటి పేజీ తరువాయి



జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉందని చివరకు బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. నెల గడిచినా ఎంత మంది చనిపోయారు, ఎంత మంది క్షతగాత్రులు అధికారికంగా వెల్లడించలేదని హరీశ్ రావు విమర్శించారు. చనిపోయిన వారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నదని ప్రశ్నించారు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం ఉందని ఓ మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదులో స్పష్టంగా ఉందని ఎఫ్ఐఆర్ కూడా అయ్యిందని మరి ఎందుకు రేవంత్ రెడ్డి యాజమాన్యాన్ని కాపాడుతున్నారని నిలదీశారు. ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు, కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికేట్ ఎప్పుడు ఇస్తారు అని బాధితులు అడిగితే, ఎస్ ఎల్ బీ సీ ఘటనలో శవాలు కూడా రాలేదు, మీకు బూడిదైనా దొరికింది అని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షలు ఇస్తామని చెబితే, 50వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు ఇచ్చి, నెల నెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీలో 2024 ఆగస్టు 20 న అనకాపల్లిలో ఓ కంపెనీ ప్రమాదం జరిగి 17 మంది మరణిస్తే, కొందరికి గాయాలు అయితే మూడు రోజుల్లో కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే 50లక్షలు, తక్కువగా గాయపడితే 25లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. ఢిల్లీ వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయిన చేసావా అని సీఎంను ప్రశ్నించారు.

## ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు



తెలంగాణ బ్యూరో, జూలై 28. (తీన్మార్ న్యూస్): ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కౌన్సిలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్ లో చేర్చాలని ఉత్తర్వులు ఇచ్చింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. కాగా జులై 15న విడుదలైన ప్రాస్పెక్టస్,నోటిఫికేషన్ పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. నోటిఫికేషన్ లోని రూల్ 3 లో ఏళ్ల చదువు/నివాస నింబంధనపై అభ్యతరాలు వ్యక్తం చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## తుది అంకానికి చేరిన కాళేశ్వరం కమిషన్ విచారణ

తెలంగాణ బ్యూరో, జులై 28 (తీన్మార్ న్యూస్): మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, అవకతవకలపై న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకానికి చేరుకుంది. ఈ విచారణకు సంబంధించిన తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేందుకు పీసీ ఘోష్ కమిషన్ సర్వం సిద్ధం చేసుకుంటోంది. ఈ నెల 31న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పదవీ కాలం ముగియనుంది. దాంతో అదే రోజున పీసీ ఘోష్ కమిషన్ వద్ద నుంచి తుది రిపోర్ట్ ను ఇరిగేషన్ శాఖ తీసుకోనుంది. ఆదివారం కోల్ కతా నుంచి హైదరాబాద్ చేరుకున్న కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రభుత్వానికి తుది నివేదిక ఇచ్చే ముందు లీగల్ అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. న్యాయపరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైనల్ రిపోర్ట్ ను పీసీ ఘోష్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## బీసీలకు 45 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తాం

హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): స్థానిక ఎన్నికలు సమీస్తోన్న వేళ బీసీలకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక హామీ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని మాటిచ్చారు. 45 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని కీలక హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన లేదని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని రాంచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఆగస్టు 2న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భారీ ధర్నాకు ప్లాన్ చేశామని ఈ ధర్నాలో బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు విజ్ఞప్తి చేశారు.

మరోవైపు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే వార్డు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు తమ కసరత్తు ప్రారంభించారు. సెప్టెంబర్ లోపు ఎన్నికలు నిర్వహించాని హైకోర్టు తీర్పుతో ఆశావాహుల్లో ఉత్సాహం పెరిగింది. అలాగే ఈ సారి ఎన్నికల్లో పోటీకి యువత ఆసక్తి కనబరుస్తున్నారు. గతంతో పోలిస్తే ఈ దఫా కొత్త తరం నాయకులు ఎన్నికల్లో నిలబడి గెలచి తమ రాజకీయ భవిష్యత్‌కు పునాది వేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

## ఎన్నికల తరువాత ఓటర్ల జాబితాలపై కుట్ర

న్యూ ఢిల్లీ, జులై 28 (తీన్మార్ న్యూస్): ఎన్నికల తరువాత ఓటర్ల జాబితాలపై కుట్రపూరితంగా (సార్) స్పెషల్ ఐడెంటిఫికేషన్ రివిజన్ తీసుకువచ్చారని పార్లమెంటు ముందు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళనకు దిగారు. సోమవారం ఇండియా పుటమి ఎంపీలు, ప్రియాంక గాంధీ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణం ఒక్కసారిగా ఉరుకులు పరుగులతో మారుమోగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి సార్ ప్రక్రియపై తీవ్ర నిరసన తెలిపారు. ప్రజల అభిప్రాయం లేకుండా, ఎన్నికల తర్వాత ఓటర్లను మత, కుల ప్రాతిపదికన వడపోసే ఈ ప్రయత్నాన్ని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా వర్ణించారు.

ఇది ఓటర్లను వర్గీకరించే, ఎన్నుకున్న ప్రభుత్వాన్ని డీలా చేసే కుట్ర అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఓటర్లను తీసేయడం కాదు. వారి గొంతుకను వినడమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ నిరసన కార్యక్రమం దాదాపు గంటపాటు సాగింది. ఓటు హక్కు కోసం, పౌర హక్కు కోసం పార్లమెంట్ గేట్ ఎదుట ఎంపీలు గళమెత్తారు.




## తెలంగాణలో సర్కారు బడులకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి

జరగనుంది. డిజిటల్ తరగతులు, ఏఐ క్లాసుల కోసం ప్రభుత్వ స్కూళ్లకు ఉచితంగా ఇంటర్నెట్ అందించనున్నట్టు సర్కారు నిర్ణయం తీసుకుంది. రానున్న 6 నెలల్లో 11,476 పాఠశాలల్లో ఉచిత ఇంటర్నెట్ అందుబాటులోకి రానుంది. కేంద్రంలో రాష్ట్టానికి జరిగిన ఒప్పందంలో భాగంగా ఇప్పటికే 5,992 స్కూళ్ళలో బీఎస్ఎన్ఎల్ ఫ్రీ ఇంటర్నెట్ అందిస్తున్న విషయం తెలిసిందే. వీటితోపాటు మరో 5,992 పాఠశాలలకు కూడా ఉచిత ఇంటర్నెట్ ఇవ్వాలని బీఎస్ఎన్ఎల్ కు రాష్ట్ర విద్యాశాఖ ఈ మేరకు లేఖ రాసింది. రానున్న ఆరునెలల్లో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం రానుండటం పట్ల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం అమ్మకాలపై నమ్మకం పెట్టుకంతో..

హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆదాయం కోసం మద్యం అమ్మకాలపై నమ్మకం పెట్టుకుందంటూ అంటూ కేటీఆర్ ఆరోపించారు. తన ట్వీట్‌లో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు, ప్రతి చేనుకు నీళ్లు, ప్రతి చేతికి పని అందిందని, ఇంటింటికి తాగునీళ్లు ఇవ్వడంలో రాష్ట్రం ఆడబిడ్డలకు ఇబ్బందులు తప్పాయని, కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని, నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణ గా మారుస్తున్నారని నిందలు వేస్తున్నారని కేటీఆర్ తన ట్వీట్ లో రాసుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పల్లె, పల్లెకు మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర జరుగుతుందని, అన్ని రంగాల్లో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్ముకుందని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఒక వ్యక్తి సగటున మద్యం కోసం చేసే ఖర్చు రూ.897 కాగా ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఈ ఖర్చు రూ.1623 కు పెరిగిందని అన్నారు. అలాగే రాష్ట్రంలోని వైన్సుల లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, దరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారని, తెలంగాణ ప్రభుత్వ సమయంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన వారు ఇప్పుడు అధికారం దక్కించుకొని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నారని, ఇందిరమ్మ రాజ్యం లో ఇంటింటికీ మద్యం అందజేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర ఖరారు




హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణాలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర ఖరారైంది. ఈ మేరకు పాదయాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను టీపీసీసీ ప్రకటించింది. ఏఐసీసీ ఆదేశానుసారం ఈ నెల 31వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లాలలో ఒక నియోజక వర్గంలో జిల్లా స్థాయి పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించేందుకు టీపీసీసీ ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమాలలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారు. నిర్ణయించిన తేదీలలో నియోజకవర్గంలోని ఒక ముఖ్యమైన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి 10 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, అనంతరం అదే ప్రాంతంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పల్లె నిద్ర చేయనున్నారు. మరుసటి రోజు తెల్లవారు జామున లేచి గ్రామంలో పెద్ద ఎత్తున శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ఆ జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, మండలం అధ్యక్షుడు, డీసీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గ్రామ సర్పంచులు ఇలా ఆ ఉమ్మడి జిల్లాకు చెందిన కీలక నేతలతో సమావేశం నిర్వహించి, సాయంత్రం మరో నియోజకవర్గంలో పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొదటి విడతగా ఆరు జిల్లాల్లో ఒక్కో నియోజక వర్గాన్ని ఎంపిక చేసుకొని జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది.

## బస్సు ప్రయాణికులకు భారీ బంపర్ ఆఫర్

హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు భారీ బంపర్ ఆఫర్ ప్రకటించింది తెలంగాణ ఆర్టీసీ సంస్థ. హైదరాబాద్– రూట్‌లో బస్సు టికెట్లపై భారీ తగ్గింపు ప్రకటించింది. ఈ రూట్‌లో వివిధ బస్సుల్లో టికెట్ ధరలపై 16% నుంచి 30% వరకు భారీ రాయితీని ప్రకటించింది. గరుడ ప్లస్ బస్సుల్లో టికెట్లపై 30 శాతం తగ్గించగా ఈ - గరుడ బస్సుల్లో 26 శాతం తగ్గించింది. సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20 శాతం రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో టికెట్లపై 16 శాతం తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ రాయితీలు అడ్వాన్స్ రిజర్వేషన్‌తో బస్సు టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు మాత్రమే వర్తించనున్నాయి. ఈ రూట్‌లో రద్దీ ఎక్కువగా ఉండటం, ప్రైవేట్ బస్సుల ధరలు అధికంగా ఉండటం వల్ల ప్రయాణికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్–విజయవాడ రూట్‌లో 10 ఎలక్ట్రిక్ బస్సులను ఇప్పటికే నడుపుతుండగా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను డిసెంబర్ 2025 నాటికి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది.

## హైడ్రాకు భారీగా నిధుల కేటాయింపు




హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రిస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 25 కోట్లు కేటాయించింది. ఈ నిధులు హైదరాబాద్ మహానగర ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులు, కుంటలు, నీటి వనరుల పరిరక్షణ, వరదల నిర్వహణ, నగర విపత్తు నిర్వహణ కార్యకలాపాల కోసం ఉపయోగించనున్నారు. ఈమేరకు హైడ్రా కమిషనర్ కు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి పేరిట ఉత్తర్వులు విడుదల అయ్యాయి.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కి సన్మానం

## రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



ములుగు, జూలై 28 (తీన్మార్ న్యూస్): ఇటీవల నూతనంగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రేగ కళ్యాణిని సోమవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు కళ్యాణికి పుష్ప గుచ్ఛం అందజేయడం తో పాటు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కళ్యాణితో బాదం ప్రవీణ్ మార్కెట్ కి సంబందించిన అంశాలలపై చర్చించారు. తదనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేద సారంగం గారికి మరియు మార్కెట్ సెక్రటరీ సోనియాకి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట్ పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణ, ఎరువుల అందుబాటుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): జిల్లాలో అంటువ్యాధుల నియంత్రణ, వ్యవసాయానికి అవసరమైన ఎరువుల అందుబాటుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజారోగ్య పరిరక్షణ లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే రైతుల అవసరాలకు ఎరువుల అందుబాటు దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూచనలతో సోమవారం అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాల్యా నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గోదాముల్లో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, స్టాక్ బోర్డుల ఏర్పాటు, ధరల పట్టికలను పరిశీలించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు అవసరమైన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేకుండా నేరుగా ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రేగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఎరువులు సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నంబర్ 8977741771 కు కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ నంబర్ కు కాల్ చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన సూచనలు చేశారు. ప్రజారోగ్యం మరియు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరాకు ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తోందని ఏదేని అక్రమాలకు పాల్పడినా, ఎరువుల కొరత సృష్టించినా, నకిలీ విత్తనాలు విక్రయాలు జరిగినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధార్ నమోదు చేయాలని, రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేయాలని రైతులు ఎక్కువ సమయం వేచియుండకుండా రద్దీ నియంత్రణ చర్యలు పాటించాలని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వ రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. అవసరమైన మందుల నిల్వలు పూర్తిగా అందుబాటులో ఉండాలని, ఏ విధంగా లోపాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఆరోగ్య కేంద్ర పరిసరాలను కూడా ఆయన పరిశీలించి శుభ్రత పరంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సమయ పాలన పాటించాలని వైద్యాధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు 59 దరఖాస్తులను అందచేశారని తెలిపారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కల్లెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి**

**చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా**



ఏటూరునాగారం, జూలై 28 (తీన్మార్ న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంక ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలసి అధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని, శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు.

భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. అంతకముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా పరిశీలించారు. అనంతరం రామన్న గూడెంలో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సహకారంతో గ్రామ సభ

**ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులులో తగ్గింపు**

**అధిక లాభాలు పొందవచ్చు : వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత**



కన్నాయిగూడెం, జూలై 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలోనీ సర్వాయి గ్రామంలో వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామ సభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సభలో వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చని, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి ముందు తరాలవారికి ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చు అని సభలో పాల్గొన్న రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పోషక విలువలు పెరుగుతాయని అందరూ ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలని సూచించారు. అనంతరం జాతీయ భద్రతా పథకం కింద మినుము విత్తనాలను సర్వాయి, చిట్యాల, భూపతిపురం రైతులకు ఉచితం గా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్,ఏఈఓ కళ్యాణి, ట్రైనర్స్ సాంబయ్య తిరుపతి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై క్వార్టర్లీ సమీక్ష సమావేశం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



మహబూబాబాద్ జిల్లా, జులై 28 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెచ్ఐవి / ఎయిడ్స్ నియంత్రణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అధ్యక్షతన క్వార్టర్లీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, హెచ్ఐవి నిర్ధారణ, చికిత్స, అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఐవి పాజిటివ్ కేసుల వివరాలు, వారు పొందే సేవలు, %ూ=% సెంటర్ల పనితీరు, టార్గెట్ గ్రూపులకు (%ఖీ-ూజౌ, మీవీ, ు+, వీఅ్రతీఖుతం%) అందజేసే సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్దిష్ట గమ్యాల ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కే జ్యోతి, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ సారయ్య, సిపిఓ మహేష్,ఐ సి టి సి స్టాఫ్ రమేష్, ఎన్జీవోస్, లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



మహబూబాబాద్ జిల్లా, జులై 28 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తోలి కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లిగ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బిలో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా %జ×ుఖ% ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పోరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడెం,లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారు. నేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సూమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబందించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ్ డి.డబ్ల్యుఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై దివ్యని సన్మానించిన కాంగ్రెస్ గ్రామ కమిటీ



కొత్తపెల్లి గోరి, జులై 28 (తీన్మార్ న్యూస్): నూతనంగా ఏర్పడిన గోరుకొత్తపల్లి, మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దివ్యని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కొత్తపల్లి కె కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, జవ్వాజి వీరస్వామి ఉపాధ్యక్షులు కళ్ళే పెల్లి కైలాసం ముదిరాజు సొసైటీ చైర్మన్ నూనె మొగిలి మాజీ సొసైటీ చైర్మన్ చెక్క రవి మాదాసు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో అందరూ సహకరించాలని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఈ సందర్భంగా ఎస్సై వారికి సూచించారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**హాస్టల్స్ ను కేటాయించిన ప్రతి అధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి**

**హాస్టల్స్ లో ఆహారం, తాగునీరు, పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలు 283 వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, హాస్టల్స్ తనిఖీ, పర్యవేక్షణ, తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఇటీవలి వరకూ హాస్టల్స్ తనిఖీ చేసినప్పుడు అక్కడ గుర్తించిన అంశాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణకు తమకు కేటాయించిన హాస్టల్స్ కు తనిఖీ కి వెళ్ళినప్పుడు బేసిక్ చెక్ లిస్టు ప్రకారం వసతులు ఉన్నాయా లేదా అనేది జిల్లా అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఇప్పటి వరకూ తనిఖీ చేయగా ఆయా హాస్టల్స్ లో ఏయే అంశాలను, సమస్యలను గుర్తించారని వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు తహసీల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, తాజా కూరగాయలు వండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి హాస్టల్ నుండి చెత్త తరలింపు జరగాలన్నారు. తప్పనిసరిగా డ్రై డే (శుక్రవారం)కార్యకలాపాలు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని అన్నారు. గతేడాది ఇబ్బందులు ఏర్పడిన ప్రాంతాలను సందర్శించాలని సూచించారు. హాస్టల్స్ లో ఫుడ్, వాటర్ సప్లై బాగుందా లేదా అనేది తప్పనిసరిగా అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి ని పరిశీలించి ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వినతులను సమర్పించేందుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందుకు తగిన ఏర్పాట్లను చేశారు. ప్రజావాణి దరఖాస్తు సమర్పించిన వారికి రిసిప్ట్ ను ఆలస్యం లేకుండా అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సాఫీగా వినతులను సమర్పించే విధంగా సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి





**వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు......

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.**

టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన గుగులోతు వీరు తన కుటుంబ సభ్యులతో కలిసి తాటాకు ఇంటిలో నివాసం ఉంటున్నానని తేదీ. 26/2/2025 న కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా తన ఇల్లు పూర్తిగా దగ్ధమై పిల్లల సర్టిఫికెట్స్, భూమి కాగితాలు, నగదు అన్ని దగ్గం అయ్యాయని తాము నివసించడానికి నివాసం లేక ఇబ్బంది పడుతున్నామని డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం హౌసింగ్ పీడీ అధికారి గారికి ఎండార్స్ చేశారు.

ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, గతంలో తల్లి పేరు మీద గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్కు ఎండార్డ్ చేయబడింది.

మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారమని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు తాసిల్దారు కు ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన గడిగ వెంకటేశ్వర్లు తన కుమారుడు గడిగ జస్వంత్ ఎనిమిదో తరగతి చదువుటకు చుంచుపల్లి బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు నందు సీటు ఇప్పించగలరని ఒకవేళ చుంచుపల్లి నందు సీటు రాలేనిచో మరి ఎక్కడైనా సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విబేధాలు లేవు**

**ఎవరు పని చేసిన పార్టీ కోసమే**

**ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటాము**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



మంగపేట, జూలై 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో విస్తృతంగా పర్యటన చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మంగపేట మండలంలో కొత్తమల్లూర్ గ్రామంలో ఇటీవల వేడినీళ్లు పడి ఒళ్ళు కాలిపోయిన వర్షిత (12) ను మరియు మహిళా కార్యకర్తరాలు మాటూరి నిర్మల (37) ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారినీ పరామర్శించి 5వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం రాజుపేట గ్రామంలో నూతన లక్ష్మి నరసింహ లాడ్జ్ నీ ప్రారంభించారు, అదే విధంగా ములుగు యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ వారి నూతన గృహానికి వెళ్లి బడిశా నాగరమేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు,లి. ఈ సందర్భంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ పార్టీలో విబేధాలు ఉన్నాయి అని కొంతమంది యూట్యూబ్ ఛానల్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు, ములుగు జిల్లాలో ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసిగట్టుగా పనిచేస్తున్నామని ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. కొంతమంది యూట్యూబ్ ఛానల్ వాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు, ములుగు జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని విభేదాలు సృష్టించాలని ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు కావున బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు నమ్మకండి అని అన్నారు, రాబోయే స్థానిక సంస్థలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామానికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని వివరించా లన్నారు, ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ ,జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహా రావు, కాకులమర్రి ప్రదీప్ రావు తాటికృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు చిలకమర్రి రాజేందర్,చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు,, నూతిలకంటి ముకుందం, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ , సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు,దంతానపల్లి నరేందర్, యలవర్తి శ్రీనివాస్,కర్రీ శ్రీను, నిమ్మగడ్డ ప్రవీణ్, రాజమల్ల సుకుమార్, గుండారాపు రమేష్, హుస్సేన్, రాజసాహెబ్, బడిశా నవీన్, రమేష్, కొమరం చంటి,, కుదురుపాక చిట్టిబాబు,, మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి,గ్రామ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు, చదలవాడ సాంబశివరావు,ఎగ్గడి అర్జున్,రూప భద్రయ్య, మునిగెల సాంబులు,రొద్ద సుదర్శన్,మహిళలు సరిత,కృష్ణవేణి, నాగ, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగెల నరేష్, కర్రీ రామ్మోహన్, కిషోర్ , భోజరావు, అంజన్ రావు పాల్గొన్నారు,

# టీబి రహిత జిల్లా కి కృషి చేయాలి

**న్యూట్రిషన్ కిట్.. మంచి పోషకాహారం**

**వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషియాన్ కిట్ల పంపిణి చేసిన కలెక్టర్**




జనగామ జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సోమవారం IMA సహకారంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ క్షయ వ్యాధి రోగులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్ష మంది జనాభాకి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని మన జిల్లాలో క్రిందట సంవత్సరం 1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1,20,000 మందికి గాను 64,261 మందికి క్షయ వ్యాధి పరీక్షలు, X-Ray, NAAT, CyTB పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అందులో 43 మందిని టీబీ వ్యాధిగ్రస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు. ఇట్టి న్యూట్రిషన్ కిట్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు. అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు లేని ఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారుతుందని అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో DMHO మల్లిఖార్జున రావు, IMA అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లవ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ విస్తృత తనిఖీలు

**ఓబుల్ కేశవపూర్లో పీహెచ్ సి, ఫర్టిలైజర్ షాప్ ఆకస్మిక తనిఖీ**

**24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి**

**Opకి వచ్చే పెషేంట్ లకి పరీక్షలు చేయండి**

**యూరియా అమ్మకాలు పక్కాగా ఉండాలి**

**కొరత సృష్టిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం జనగాం మండలంలో ని ఓబుల్ కేశవపూర్ లోని పీహెచ్ సి ని కలెక్టర్ సందర్శించి ANC రిజిస్ట్రేషన్స్, NCD పోర్టల్ అప్డేట్,చిన్న పిల్లల సీజనల్ వ్యాధులకు సంబందించిన మెడిసిన్స్ నిల్వలని పరిశీలించారు. అనంతరం వైద్య అధికారులతో మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని,ఓపి సేవలు పెంచాలని,టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, X రే సేవలు అందించాలన్నారు. EDD కేసులను ఫాలోప్ చేయలని ఫీవర్ క్యాంప్స్ పెంచాలని డెంగ్యు కేసులు నివారించాలన్నారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవలన్నారు. అనంతరం పీహెచ్సి ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును సందర్శించి ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాల రిజిస్టర్ లను పరిశీలించి అమ్మకాల వివరాలు సవివరంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరం గా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



వరంగల్ జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెస్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలమేరకు జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి గార్లతో ప్రజావాణి నిర్వహించడమైనది . సోమవారం నిర్వహించిన ప్రజావాణి లోహామొత్తంహాదరఖాస్తులు 152 లు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో రెవెన్యూ 60 , హౌసింగ్ కి 28 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 64 దరఖాస్తులు వచ్చాయాని వాటిని సంబంధిత శాఖకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిపిఓకల్పన ,డిసివో నీరజ , కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, సంబంధిత శాఖలహాజిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మధ్య మునగ నాటండి.. లాభాలను రెట్టింపు చేసుకోండి

## రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 28 (తీన్మార్ న్యూస్): పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి%-%ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డిని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి. మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10-12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు. పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై సీసీ కెమెరాలపై అవగాహన : ఎస్సై దివ్య




కొత్తపల్లి గోరి, జులై 28 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరాలపై సీసీ కెమెరాలు పై అవగాహన నిర్వహించిన ఎస్సై దివ్య, కొత్తపల్లి కె గ్రామపంచాయతీలో సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు గ్రామాలలో తిరిగినట్టు అనుమానాస్పదంగా అవుపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాలో ఉండే విధంగా గ్రామస్తులు చూడాలని గ్రామ ప్రజల ను కోరనైనది. గ్రామాలలో ఏదైనా సమస్య ఉన్నట్టయితే గొడవలు పడకుండా శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్సై గారిని సన్మానించారు. వీరితోపాటు కానిస్టేబుల్స్, ఉపేందర్, కిరణ్, గ్రామస్తులు పోచంపల్లి సాంబయ్య, కందికొండ రాజకుమార్, సముద్రాల రాజేష్, పిట్టల రాజేందర్, చిలకల సమ్మయ్య, నూనె రాజు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇకపై వాట్సాప్ ద్వారా ప్రజావాణికి అర్జీలు

### హైదరాబాద్ కలెక్టరేట్ పరిధిలో అవకాశం

### కలెక్టర్ హరిచందన ఎక్స్ వేదికగా వెల్లడి




హైదరాబాద్, జులై 28 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో ప్రజావాణి దరఖాస్తుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ప్రజావాణికి అంతా నేరుగా వచ్చి ఫిర్యాదులు చేసేవారు. అయితే ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు సోమవారం నుంచి వాట్సాప్ ద్వారా ప్రజావాణికి అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్ హరిచందన సోమవారం అధికారిక ఎక్స్ వేదికగా వెల్లడించారు. హైదరాబాద్ పౌరులారా ఇప్పుడు పాలన మీ దగ్గరికి వస్తోందని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు రాకుండ ఫిర్యాదులను వాట్సప్ ద్వారా సెండ్ చేయవచ్చని తెలిపారు. 7416687878 నంబర్‌కు ఫిర్యాదులను చేయోచ్చని స్పష్టం చేశారు. ఈ వాట్సప్ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే వాటిని సంబంధిత సిబ్బంది మానిటరింగ్ చేసి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పోర్టల్ లో ఫిర్యాదు చేసిన వారికి ఐడీ నెంబర్ కేటాయిస్తారు. వారంలోపు ఆ ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలు సమాచారం అంతా వాట్సప్ ద్వారా తెలియజేస్తారు. అయితే, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు, ప్రైవేటు ఉద్యోగులు తదితరులు ప్రజావాణికి రాలేకపోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు హైదరాబాద్ కలెక్టర్ ఈ వాట్సప్ ఫిర్యాదుల నిర్ణయం తీసుకున్నారు. ఇక, కలెక్టరేట్‌కు డైరెక్ట్‌గా వచ్చే ఫిర్యాదులతో సమానంగానే ఈ వాట్సప్ అర్జీలను కూడా ఒకే ప్రాధాన్యత ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తీపికబురు

### డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.2 లక్షల వరకు రుణం


### తొలి విడతలో 4,16,500 ఇదిరమ్మ ఇళ్ల మంజూరు



తెలంగాణ బ్యూరో, జులై 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో నిరుపేదలెవరూ గూడు లేకుండా ఉండొద్దనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇదిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఈ పథకంలో ముందుగా పూరిగుడిసెలు, అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న వారికి ఫస్ట్ ప్రియారిటీ ఇస్తున్నారు. అదేవిధంగా సొంత స్థలం ఉన్న వారికి తొలి దశలో ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పనుల పురోగతిని అప్‌డేట్ చేస్తుండగా ఏఐ టెక్నాలజీతో అక్రమాలను గుర్తించి, చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి దశల వారీగా రూ.5 లక్షలను సర్కార్ లబ్ధిదారుల బ్యాంకులో ఖాతాల్లో జమ చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తున్నారు. కానీ, ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతోన్న కొందరు పథకానికి అర్హులైనా పునాదిని కూడా నిర్మించలేని స్థితిలో ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం లబ్ధిదారులకు తీపికబురు చెప్పింది. అలాంటి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్లో ఇప్పటికే సభ్యులుగా ఉంటే వారికి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందించనున్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఎలాంటి అప్పుల్లేని సభ్యులు బ్యాంక్ లింకేజీ, సీఐఎఫ్, శ్రీనిధి ద్వారా రుణాన్ని పొందవచ్చు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రుణాలు కూడా మంజూరయ్యాయి

# విద్యుత్ సరఫరాలో అలర్ట్‌గా ఉండాలి

## ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్



**హైదరాబాద్, జులై 28:** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్‌లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై మాతో ఢిల్లీకి రావాలి




**హైదరాబాద్, జులై 28:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు భాజపా నేతలు తెలంగాణ శాసనసభలో ఆమోదం తెలిపి దిల్లీలో అడ్డుకుంటున్నారని మంత్రి పొన్న ప్రభాకర్ విలేకరుల సమావేశంలో విమర్శించారు. మంత్రివర్గ భేటీ అనంతరం ఆయన పలు విషయాలపై సచివాలయంలో మాట్లాడారు. వచ్చే నెల ఆగస్టు 5,6,7 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్ కోరామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారంతా తమతో కలిసి దిల్లీకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

**50 శాతం కోటా ఎప్పుడో దాటిపోయింది :**

గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని తగ్గించిందని మంత్రి పొన్నం మండిపడ్డారు. రిజర్వేషన్ల పెంపు బిల్లును తాము మార్చి 30వ తేదీన రాష్ట్రపతికి పంపించామని తెలిపారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం కోటా ఎప్పుడో దాటిపోయిందని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని 50 శాతం కోటా బీసీల విషయంలో మాత్రమే ఎందుకు అడ్డువస్తుందని? పొన్నం ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నామని అన్నారు. సామదానభేదదండోపాయాలు అన్నట్లుగా అన్ని రకాలుగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. కేంద్రమంత్రులకు అగ్ర నేతలకు దీనిపై వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుమారు 5 గంటల పాటు జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించారు. గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్స్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. దీంతో పాటు ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్థానికత అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు.

# గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

### అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు

### గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి

**హైదరాబాద్, జులై 28 :** గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, -ట్రైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం


వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## పహల్గామ్ ఉగ్రవాదుల హతం

## నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

**శ్రీనగర్, జూలై 28:** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్‌ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్–లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా




సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహిం చాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టు ముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు.

# భారత సత్తాకు నిదర్శనం.. ఆపరేషన్ సిందూర్

మొదటి పేజీ తరువాయి

ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్–400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా



అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.



# యువకుడి ఆత్మహత్యాయత్నం

## మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది

## అభినందించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జులై28 :** దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# బనకచర్ల పనులు చేపట్టలేదు

## రాజ్యసభలో కేంద్రం వెల్లడి

## కేంద్ర జల సంఘానికి ఏపీ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు

**న్యూఢిల్లీ, జులై 28:** పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



### ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా

# దివ్య దేశ్‌ముఖ్

## ఫైనల్లో కోనేరు హంపి ఓటమి



ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్?గా నిలిచిన దివ్య దేశ్?ముఖ్?ను విశ్వనాథన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

# ఐదో టెస్టుపై భారత్ దృష్టి

## పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం

మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో భారత్ క్లిష్ట పరిస్థితులను అధిగమించి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ధైర్యసాహసాలు జట్టును ఓటమి నుండి కాపాడాయి. అయితే ఈ టెస్ట్ తర్వాత భారత్ ఇప్పటికీ సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ మైదానంలో జూలై 31 నుండి ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ప్రస్తుతం 2-1తో ఆధిక్యంలో ఉంది. భారత్ ఇప్పుడు ట్రోఫీని గెలుచుకునే అవకాశం లేదు. కానీ సిరీస్‌ను డ్రా చేసుకోవడం ద్వారా గౌరవప్రదమైన పునరాగమనం చేసే అవకాశం ఖచ్చితంగా ఉందనే చెప్పవచ్చు.అయితే ఈ నిర్ణయాత్మక టెస్ట్ కు ముందు.. టీం ఇండియా గాయాలు, ఫామ్ అనే రెండు సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే చివరి టెస్ట్ కోసం భారత జట్టులో కనీసం నాలుగు మార్పులు జరిగే అవకాశం ఉంది. మాంచెస్టర్ టెస్ట్ డ్రా అవ్వడం భారత్ కు ఖచ్చితంగా ఉపశమనం కలిగించిందనే చెప్పవచ్చు. కానీ ఓవల్ టెస్ట్ కోసం భారత్ సన్నాహాల్లో అతిపెద్ద అడ్డంకి ఇద్దరు కీలక ఆటగాళ్ళు రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో లేకపోవడం.మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ కాలి వేలుకు గాయం అయ్యింది. దీంతో అతను ఐదవ టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చే అవకాశం ఉంది. పంత్ స్థానంలో ఎన్ జగదీసన్‌ను జట్టులోకి తీసుకున్నప్పటికీ, జురెల్‌కు ఆడే అవకాశం లభించే అవకాశం ఉంది. జురెల్ కూడా ఇండియా ఎ జట్టులో సభ్యుడు, కాబట్టి అతనికి జగదీసన్ కంటే కొంచెం ఎక్కువ అనుభవం ఉంది.జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా షెడ్యూల్ ప్రకారం ఈ సిరీస్‌లో కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాల్సి వచ్చింది.ఇప్పుడా కోటా పూర్తయింది. అతను ఓవల్ టెస్ట్‌లో ఆడకపోవడం దాదాపు ఖాయం. అయితే మ్యాచ్ తర్వాత ప్రెస్ మీట్ లో గౌతమ్ గంభీర్ తన ఆటపై సస్పెన్స్ వ్యక్తం చేశాడు. మొదటి రెండు టెస్టులు



ఆడిన ఆకాశ్‌దీప్ సింగ్‌ను తిరిగి అతని స్థానంలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాల్గవ టెస్ట్‌లో ఫిట్‌నెస్ కారణంగా అవుట్ అయ్యాడు.నాల్గవ టెస్ట్‌లో ఆకాష్‌దీప్ స్థానంలో ఆడిన అన్షుల్ కాంబోజ్ అంతగా రాణించలేదు. అతని స్పీడ్ లైన్-లెంగ్త్ నిరుత్సాహ పరిచాయి. అతనికి ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతో అతన్ని తొలగించి అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ అరంగేట్రం చేసే అవకాశం ఉండవచ్చు. నాల్గవ టెస్ట్‌కు ముందు అర్ష్‌దీప్ గాయపడ్డాడు. కానీ ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ ఫిట్‌గా లేకపోతే, ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే ఛాన్స్ ఎక్కువగా ఉంది. నాల్గవ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్‌కు ఆల్ రౌండర్‌గా అవకాశం లభించింది. కానీ అతను బౌలింగ్ లో ప్రభావం చూపలేకపోయాడు . బ్యాటింగ్‌లో అంతగా రాణించలేదు. అతని స్థానంలో అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను చేర్చుకోవాలని జట్టు పరిశీలిస్తోంది. కుల్దీప్ తిరిగి రాకపోతే, కరుణ్ నాయర్ తిరిగి వచ్చే అవకాశం కూడా ఉండవచ్చు. కానీ కుల్దీప్‌కు అవకాశం వస్తే, నాయర్ బ్యాట్స్‌మన్‌గా జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం లేదు. టాప్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్ రెండవ ఇన్నింగ్స్‌లో డకౌట్ అయినప్పటికీ.. మొదటి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నాడు.

**ఓవల్‌లో జరిగే 5వ టెస్ట్ కోసం**

**భారత సంభావ్య ప్లేయింగ్ 11:**

శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్/ప్రసిద్ధ్ కృష్ణ.

# పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే

### టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా? అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు? ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా? జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లాడకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.


## ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టుకు రిషభ్ పంత్ దూరం

మాంచెస్టర్ వేదికగా జరిగిన్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన టీమ్?ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆ విషయాన్ని బీసీసీఐ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. తన కుడి కాలుకు ఫ్యాక్చర్ కావడం వల్లే ఐదో టెస్టులో పంత్ ఆడడం లేదని వెల్లడించింది. అతడి స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ జగదీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది.అయితే నాలుగో టెస్టులో తొలి రోజు బ్యాటింగ్ చేస్తుండగా రిషభ్ గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి నేరుగా పాదానికి బలంగా తగిలింది. దీంతో స్టేడియంలోనే బాధతో పంత్ విలవిలలాడాడు. 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడని అంతా అనుకున్నారు.కానీ గాయం వేధిస్తున్నప్పటికీ రెండో రోజు బరిలోకి దిగాడు. హాఫ్ సెంచరీ (54) బాదాడు. అయితే గాయం వల్ల పంత్ కీపింగ్ చేయలేదు. అతడికి సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్‌జురెల్ వికెట్? కీపింగ్ చేశాడు. నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా రిషభ్ బ్యాటింగ్‌కు దిగలేదు. గాయం పెద్దది కావడంతో అతడు మ్యాచ్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ పేర్కొంది.బీసీసీఐ మెడికల్ టీమ్ పంత్ ఆరోగ్య పురోగతిని నిరంతం పర్యవేక్షిస్తూనే ఉందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అతడు తొందరగా జట్టులోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఐదు టెస్ట్?కు పంత్ దూరమవ్వడంపై కోచ్ గౌతమ్ గౌంభీర్ స్పందించాడు. కాలికి గాయంతోనే పంత్ బ్యాటింగ్ చేశాడని, అతణ్ని ఎంత పొగిడినా తక్కువేనని అన్నాడు.రాబోయే తరాలు ఇలాంటి ఇన్నింగ్స్‌ల గురించి చర్చించుకుంటాయని పేర్కొన్నాడు. పంత్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఇలా గాయపడటం చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అతడు తొందరగా కోలుకొని త్వరగా జట్టులోకి చేరతాడని ఆశిస్తున్నానని, టెస్టు క్రికెట్‌లో రిషబ్ చాలా విలువైన ఆటగాడంటూ మ్యాచ్ అయ్యాక గంభీర్ మాట్లాడాడురు.కాగా, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా (107 నా), వాషింగ్టన్ సుందర్ (101 నా) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను డ్రాగా ముగిసేలా చేసారు. అంతకుముందు శుభ్‌మన్ గిల్ (103) శతకం బాదేశాడు. కేఎల్ రాహుల్ (90) త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అయితే నాలుగో మ్యాచ్ డ్రాతో ప్రస్తుతం 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఐదో టెస్టు ఈనెల 31న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ 2-2 తేడాతో ముగియనుంది.

# నేనే కెప్టెన్‌గా ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడిని

### మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం





ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్ చివర్లో బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై అశ్విన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ ప్రవర్తన సరికాదని మండిపడ్డాడు. తానే టీమిండియా కెప్టెన్‌గా ఉండి ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడినని తెలిపాడు. డ్రాకు అస్సలు ఒప్పుకోకపోయేవాడినని, ఆఖరి 15 ఓవర్లు కూడా ఆడించేవాడినని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా అసాధారణ ప్రదర్శనతో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది.అద్వితీయమైన బ్యాటింగ్‌తో రాణించిన జడేజా, సుందర్‌ల సెంచరీలను అడ్డుకోవాలనే దురుద్దేశంతో బెన్ స్టోక్స్ నిర్ణీత సమయం కన్నా ముందే డ్రాకు ప్రతిపాదించాడు. అయితే ఈ విజ్ఞప్తికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో సహనం కోల్పోయిన బెన్ స్టోక్స్.. భారత ఆటగాళ్లను అవమానపర్చేలా మాట్లాడాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీలు చేస్తారా? అని హేళన చేశాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఇంత హేళన చేసినా.. సహనం కోల్పోని జడేజా.. డ్రా అనేది తమ చేతుల్లో లేదని చెప్పాడు. ఇద్దరు సెంచరీలు పూర్తి చేసుకున్న అనంతరం భారత్‌కు డ్రాకు అంగీకరించడంతో మ్యాచ్ ముగిసింది. అయితే జడేజాపై కోపంతో బెన్ స్టోక్స్ అతనికి షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అసహనం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్లిపోయాడు. బెన్ స్టోక్స్ తీరుపై ఓ జర్నలిస్ట్‌తో మాట్లాడిన అశ్విన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.'ద్వంద వైఖరి అనే పదాన్ని ఎప్పుడైనా విన్నారా? ఆ పదం అర్థం కావాలంటే నాలుగో టెస్ట్ ఆఖరి పది నిమిషాల ఆటను చూడాలి. ఇంగ్లండ్‌కు నిరాశ ఎదురైందని, భారత్‌కు అలాంటి ఫిలింగే కలగాలని కోరుకోవడం ఏంటి? హ్యారీ బ్రూక్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తావా? అని స్టోక్స్ అన్నాడు. అసలు హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ ఎవడు చేయించమన్నాడు. స్టీవ్ హర్మిసన్, ఆండ్రూ ఫ్లింటాఫ్‌ను తీసుకొచ్చి వేయించు. ఎవరు వద్దన్నారు? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయించడం మీ తప్పు. భారత్‌ది కాదు.

# అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరుత్సాహ పరుస్తుంది.

# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షఏ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.



# వావ్ తమన్నా..!

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా కెరీర్ జర్నీ, లవ్ స్టోరి గురించి తెలిసిందే. టాలీవుడ్ -కోలీవుడ్- బాలీవుడ్ లో ఈ భామ చాలా కాలంగా మూడు ముక్కలాట ఆడుతోంది. పెద్ద స్టార్ల సరసన అవకాశాలు దక్కకపోయినా, తెలివిగా లాంగ్ రన్ ని కొనసాగిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను తమన్నా స్పీడ్ ఏమాత్రం తగ్గడం లేదు. తాజాగా మనీష్ మల్హోత్రా డిజైనర్ లెహంగాలో ఈ బ్యూటీ తళుక్కున మెరిసింది. మిల్కీ బ్యూటీ అందాలకు వ్వావ్! అంటూ అభిమానులు థమ్సప్ ఇస్తున్నారు.

మనీష్ జీ డిజైనర్ దుస్తుల్లో గ్లాం అవతార్ ఒక గొప్ప అనుభూతి అని మిల్కీ బ్యూటీ ఆనందం వ్యక్తం చేసింది. ఆ కోచర్ పార్టీ ప్రత్యేకమైనది... ఎంత అద్భుతమైన రాత్రి.. INAYA అనేది స్వచ్ఛమైన కవిత్వం.. మీలాగా ఎవరూ గ్లామరస్‌గా మార్చలేరు! అంటూ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ప్రశంసించింది.


కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తమన్నా భాటియా సూపర్ నేచురల్ థ్రిల్లర్ -ఓదెలా 2-లో కనిపించింది. అశోక్ తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హెబా పటేల్ కూడా మరో కథానాయిక. అజయ్ దేవ్‌గన్ -రైడ్ 2-లో నాషా అనే ప్రత్యేక పాటలో నర్తించింది. -డేరింగ్ పార్టనర్స్- అనే అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్‌లో డయానా పెంటీతో కలిసి తమన్నా కనిపించనుంది. ఈ సిరీస్‌లో జావేద్ జాఫెరి - నకుల్ మెహతా తదితరులు నటించారు. ఈ సిరీస్ విడుదల తేదీని ఇంకా ప్రకటించలేదు. అజయ్ దేవగన్ - సంజయ్ దత్ లతో పాటు అడ్వెంచర్ థ్రిల్లర్ -రేంజర్-లో తమన్నా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్ ఫారెస్ట్ రేంజర్ గా - సంజయ్ దత్ విలన్ గా కనిపించనున్నారు. జగన్ శక్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం 2026 లో విడుదల కానుంది.

# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదు-ర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.



# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463